
# జైమిని Jaimini

**Astrological Bi-Linguval monthly e-magazine**

*(Available in 'Telugu' and 'English' languages)*

**July 2018**





# Jaimini

## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English

**Founder Editor-** Sampath kumar Medavarapu

**Editor-** Shanmukha Teli

---

**Volume-2 ; Issue-13** **07-07-2018** **సంపుటి- 2; సంచిక-13**

---

श्लो॥ दशा प्रबन्धैन विचिंतयेत् दृढम्
दृढेतरं चाऽष्टकवर्ग गोचरैः
दृढाऽदृढं योगवशेन चिंतयेत्
इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present Daśā
Adṛḍhakarmā by Aṣṭakavarga-Gocāra [Transit ],
Dṛḍhādṛḍhakarmā by Yoga.
Thus the micro level technique of the predictions.

---

**All published articles will become automatically copyrighted to the Jaimini Bi-lingual Monthly eMagazine Telugu & English, unless otherwise stated.**

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly eMagazine

## Telugu & English

www.jaimini.org

sampathkumar57@gmail.com

Volume-2 ; Issue-13 July 2018

Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh.K

3-YVLN Prasad

4-Chandrasekhar Rao.CH

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-Nirmala Devi.K

9-Dr. Sunadari Prakhya

10-Kamala Devi.N

11 -P.V.Ramana

CONTENTS

1- సంపాదకీయం- సంపత్ కుమార్ .M

2- జాతక సార సంగ్రహం-సంపత్ కుమార్.M

3- 54-आरूढ योगार्थ दशा-

Arudha Yogartha Dasa

-Sampath kumar Medavarapu

## సంపాదకీయం

నమస్తే ! ఈ సంచికలో 54 వ జైమిని దశా విధానం వ్యాసం అందరినీ అలరిస్తుందని ఆశిస్తున్నాము. జైమిని విధానంలో అందరూ ఇతోధిక కృషి చేయగలరని భావిస్తున్నాము.

Sampathkumar57@gmail.com

Swasti

25-06-2018;

Sampath kumar.M

Un-published *5th Chapter* of "Upadesa Sutras"

This 5th Chapter taken from Sri Ravindra Bhgavat, which was came to his hands from

Sri Mathura Krishnamurthy Sastry garu and himself got from his Guru Sri Sripada Venkataramana Daivajna.

First time this 5th Chapter being coming in to light with "*Sampathkaree*" English translation



"*Sampathkaree*" English translation by Sampath kumar.M

5th Chapter in Jaimini "Upadesa Sutra"

Will be continued from next Issue........

we regret for break of this serial.

# INDIA's Mahadasa From To

Saturn 1946-07-21 1965-07-21

Mercury 1965-07-21 1982-07-21

Ketu 1982-07-21 1989-07-21

Venus 1989-07-21 2009-07-21


Sun 2009-07-21 2015-07-21

Moon 2015-07-21 2025-07-21

Mars 2025-07-21 2032-07-21

Rahu 2032-07-21 2050-07-21

Jupiter 2050-07-21 2066-07-21


శ్రీ రాఘవభట్టు విరచిత
జైమిని సూత్రభాష్యమ్
( జాతకసార సంగ్రహం )
12 ఆయుర్దాయ దశలు - ఉదాహరణలతో
బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్ కుమార్
M.A సంస్కృతం
ప్రింట్ బుక్ కావలసినవారు
మోహన్‌పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరం - 533101.
ఫోన్ : 0883 - 2462565, సెల్ : 9032462565
వెల :
200/-

*Good Luck*

\

# గొట్టుముక్కల రాఘవభట్టు [ క్రీ॥శ॥ 1704 ]

విరచిత

# జాతకసార సంగ్రహమ్ { ఆయుర్దాయ పరిచ్ఛేదమ్}

గత సంచిక తరువాయి భాగం.................................



సంపత్‌కుమార్ జాతకములో–ఆయుర్లగ్నం – మిధునం, ధర్మార్థ కామ మోక్షరాశులలో వరుసగా జన్మలగ్నాదిగా లెక్కించగా, మిధునం మోక్ష రాశి అయినది. సపాదఘుటికలగ్నము ధర్మరాశి అయినది. పై పట్టికరీత్యా ఆయుర్ల గ్నం మోక్షం, సపాదఘుటికాలగ్నము ధర్మరాశికి చూడగా, అల్పాయువు వచ్చినది. అనగా 33 సం॥లు, ఇది తప్పు. 9 ని॥లు సవరించగా, జనన సమయము రాత్రి (అర్ధరాశి) 8.01 ని॥ అగును. అపుడు సపాద ఘటికాలగ్నము ధనుస్ అగును. పట్టికరీత్యా మధ్యాయువు వచ్చును. (ఇది సరికాదు) మరొక విధముగా సవరణ చేయవచ్చు.

కక్ష్యావృద్ధి విధానం – ఆయుర్లగ్నాధిపతి బుధుడు, నవాంశలోఉచ్ఛ పొందుటచేత, భాగాధికుడగు గురుడు చూచుటచేత మధ్యమాయువుగామారి నది. మొదటివిధానంలో మూడుజంటలవల్ల మధ్యాయువు వచ్చినది; మరొక విధానం (వాంచానాథుడు) లగ్న–హోరాలగ్నములవల్లకూడా మధ్య మాయువు వచ్చినది; మరొక నాల్గవ విధానంలో భాగాధిక హోరాలగ్నముల వల్ల కూడా మధ్యాయువు వచ్చినది.

ఈ సపాదఘటికాలగ్నము ఆయుర్లగ్నములతో, విశ్లేషించు ఆయుర్విధాన మును మరింత సంస్కరించవలసియున్నది.

సంస్కృత మూలం – అత్ర లగ్నాధిపే కారకే సతి ఆయుర్దాయ విశేషః । తద్యధా –

శ్లో॥ అష్టమేశ స్థితో రాశిః హోరాలగ్నముదాహృతమ్
లగ్నాధిప స్థితో రాశిః లగ్నమిత్యపికేచన ।
ఇదం లగ్నాధిపే సర్వ భాగాధిక గతేస్మృతమ్
లగ్నాద్ధోరాత్తు గణయేత్ చతుర్భిశ్చ హరేత్తథా ।
దీర్ఘం చతుర్ను శిష్టేషు మధ్యమాయుస్త్రిషు స్మృతమ్
ద్వయోరల్పం భవేదాయురేకే నాల్పతరం స్మృతమ్ ।

అస్యార్థః– లగ్నాధిపే కారకే సతి,లగ్నాధిపస్థిత రాశిం లగ్నం కృత్వా అష్టమేశ స్థితరాశిం హోరాలగ్నం చ కృత్వా హోరాలగ్నే బలవతి తదారభ్య లగ్నాం తం। లగ్నేబలవతిలగ్నాదారభ్యహోరా లగ్నాంతం గణయిత్వా, లబ్ధసంఖ్యాం చతుర్భిర్విభజ్య, చతుస్త్రిద్వి ఏక శేషేషు క్రమేణ పూర్ణమధ్యాల్పాల్పతరమాయుర్ జ్ఞాతవ్యమితి । ఏవమాయుర్నిశ్చిత్య పశ్చాద్దశా లిఖ్యంతే ।

## లగ్నాధిపతే - భాగాధికుడైతే ?

తాత్పర్యం - జన్మలగ్నాధిపతే భాగాధిక గ్రహమైనచో, లగ్నము నుండి అష్టమాధిపతియున్నరాశిని హెూరాలగ్నముగానూ, లగ్నాధిపతియున్న రాశిని లగ్నముగానూ భావించాలని కొందరి అభిప్రాయం.

మరొక అభిప్రాయములో-లగ్నాధిపతి, భాగాధికుడైనపుడు, లగ్నాధిపతి ఉన్న రాశిని లగ్నముగా గ్రహించి, అష్టమాధిపతి యున్నరాశిని హెూరాలగ్నముగానూ భావించి, హెూరాలగ్నము బలమైనది అయితే, హెూరా లగ్నం నుండి లగ్నాంతం వరకూ లెక్కించి వచ్చిన సంఖ్యను 4చే భాగించగా శేషము 4 అయితే దీర్ఘాయువు 3 అయితే మధ్యాయువు; 2. అల్పాయువు; 1. అల్పతరాయువు.

ఒకవేళ లగ్నము బలమైనదైతే లగ్నమునుండి హెూరాలగ్నాంతము వరకు లెక్కించి పైన చెప్పిన విధముగా ఆయువు నిర్ణయించవలెను.

## తత్రాదౌ హెూరాదశా - గణనా

సంస్కృతమూలం - జన్మలగ్న మారభ్య ప్రాచీవృద్ధిర్విషమభేషు । పరావృత్తోత్తరేషు । నాథాంతాః సమాః ప్రాయేణ ఇతిన్యాయేన ప్రకృతిచక్ర వనేన మందోజ్యాయాన్ గృహేషు ఇతి న్యాయేన లగ్నమారభ్య దశాంతర్దశాశ్చ నేయాః॥ వర్షగణనంతు ప్రకృతి చక్రవశేన నాథపర్యంతం ఏకైకరాశిమేకైన వత్సరంకృత్వాజ్ఞేయా । అయం నియమః సర్వ దశాసాధారణః । అత్రాపి జ్ఞేయం-స్వస్థేదారాః సుతస్థేజన్మ - ఇతిన్యాయేన స్వామియుక్తరాశేః ద్వాదశ వర్షాత్మికా దశా । స్వామిసప్తమస్థే దశవర్షాత్మికేతి । నక్వచిదితి న్యాయేన క్వచిత్ కారకాది దశా విశేష నియమస్య భంగః ।

## హెూరాదశా గణిత విధానము

జన్మలగ్నముతో ప్రారంభించి ప్రకృతి చక్రమురీత్యా దశలనూ, అంతర్దశలను ఏర్పరచవలయును. లగ్నాధిపతి ఏ రాశిలో వుండునో అంతవరకూ లెక్కించి అన్ని సం॥ములు,లగ్నమునకు ఆ లగ్నరాశికి దశా సం॥ములగును. ప్రతీరాశికీ దశా సం॥ములు ఇట్లే లెక్కించవలయును. ఈ నియమము సామాన్యముగా అన్ని రకముల దశలకూ వర్తించును. రాశినాధుడు అదే రాశిలో వుంటే=12 సం॥లు ఆ రాశికి సప్తమంలోవుంటే=10 సం॥ 'కారక దశ' దశలో ఇది వర్తించదు.

## హోరాదశా మారక నిర్ణయం

సంస్కృతమూలం - విశేషస్తు తత్తద్దశా ప్రకారేణ లిఖ్యంతే । అస్యాం దశాయాం మారక నిర్ణయః-పూర్వోక్త హోరాలగ్నస్య యః అధిపతిః తస్మిన్ కారకాపేక్ష యా బలవతి సతి తమారభ్య 'హోరాపత్యాపేక్షయా,కారకేబల వతి కారకమారభ్య **"స్వకర్మ చిత్తరిపు రోగనాథ ప్రాణీమారకః; చిత్తనాథః ప్రాయేణ తద్రుక్షదశాయాం నిధనమ్;తత్రాపి కాలాద్రిపురోగచిత్త నాధాపహారే;** ఇతి న్యాయేన బలవద్ గ్రహాదారభ్య తృతీయ షష్ఠాష్టమ వ్యయేశానాం మధ్యే యోబలవాన్ సమారకః । అస్యా దశాయాం షష్ఠాధిపతిః ప్రాయేణ మారకః -భవతీతి విశేషః ।

**తాత్పర్యం -1. భాగాధిక - హోరాలగ్నాధిపతులలో, భాగాధికుడు బలవంతుడైనచో, ఆ గ్రహమున్న రాశినుండి 3-6-8-12 అధిపతులలో బలవంతుని రాశి దశయందు మరణము కలుగును.**

**2. హోరాలగ్నాధిపతి -భాగాధిక గ్రహముకంటే బలవంతుడైనచో, హోరాలగ్నాధిపతియున్న రాశినుండి 3-6-8-12లో బలవంతుల రాశి దశయందు, భాగాధికరాశికి 6-8-12 అధిపతులలో బలవంతుని అంతర్దశా రాశిలో మరణము కలుగును.**

**ఈ హోరాదశలో 6వ అధిపతి, సాధారణముగా మారకమునిచ్చును. ఇది ఈ హోరాదశలో విశేషము.**

సంస్కృతమూలం - అత్రోక్త సూత్రాణామయమర్థః స్వకర్మచిత్త రిపురోగ నాధప్రాణీమారకః- అత్ర తత్రాపి కాలాదితి సూత్రస్థ కాలపదస్యాపకర్షః। తథాచ కాలాత్ హోరాలగ్నాధిపతేః స్వాత్మ కారకాద్వా బలవశేన కర్మ=తృతీయం; చిత్తం=షష్ఠం; రిపు=ద్వాదశం; రోగం=అష్టమం, ఏతేషాం వినాధాః తేషాం మధ్యే యస్యకస్యాపివా మారకమస్తు । ప్రకృతేః కీదృశాయామిత్యత ఆహా । తద్రుక్షదశాయాం నిధనం । మారకస్వామికరాశి దశాయాంనిధన మిత్యర్థః । నను మారకరాశేః మహాదశాయామపి కదామృతి ర్భవిష్యతీ త్యతా హ । అత్రాపి కాలాద్రిపు రోగచిత్త నాధాపహారే । తత్రాపి స్వకర్మ చిత్తేతిసూత్రస్య స్వపదస్యో త్కర్షః।

**తాత్పర్యం - తత్రాపి కాలాత్ రిపురోగ చిత్త నాధాపహారే " అను 2-1-60 జైమినీ సూత్రములో, కాల పదము అపకర్షచేత=హోరా లగ్నాధి**

**పతిని అర్థముగా చెప్పవలయును. కనుక వీరిలో బలవద్ గ్రహమునకు 3-6-8-12 లలో బలవద్రాశి మరణ మిచ్చును. మహాదశలో మరణము ఎప్పుడు వచ్చును? అనగా స్వపదము యొక్క ఉత్కర్షచేత భాగాధిక గ్రహము యొక్క 3-6-8-12 రాశుల అంతర్దశలో మరణము కలుగును.**

సంస్కృతమూలం - తధాచ స్వస్మాత్=కారకాత్, హోరాలగ్నాధిపతే ర్వాన్యూనబలవశేన, రిపురోగ చిత్త నాధా యేవర్తంతే, తేషాం మధ్యే, యో బలవాన్ తదపహారే= తదంతర్దశాయాం మరణ మితిశేషః। అత్రేదం విభాగః। కారక హోరాధిపయోర్మధ్యే బలవత్ స్వామిక రాశిదశాయాం, హోరా లగ్నాధిపత్యపేక్షయా షష్ఠాష్టమ వ్యయేశానాంమధ్యే, బలవత్ స్వామిక రాశ్యంతర్దశాయాం నిధనం వక్తవ్యమ్ ।

**తాత్పర్యం - భాగాధిక హోరాలగ్నాధిపతులలో తక్కువ బలవంతులకు 3-6-8-12 అధిపతులలో బలం కలిగిన రాశి అంతర్దశలో మరణం కలుగును. బలవంతుని రాశి దశలో, 6-8-12 అధిపతులలో బలవంతుల రాశ్యంతర్దశలో మరణము చెప్పవలయును.**

సంస్కృతమూలం - యది హోరాలగ్నాధిపతిర్బలవాన్, తదా హోరా లగ్నాధిపతి మారభ్య, కర్మచిత్త రిపురోగనాధానాం మధ్యే బలవత్ స్వామిక రాశిదశయాం, కారకాపేక్షయా షష్ఠాష్టమ వ్యయేషు యోబలవాన్ । యత్తు పూర్వోక్తైనైవర్త్మ నా తద్దశాయాం మృతిం వింద్యాత్ । నిశ్చయేన సదాన్నృణా మితి । తత్విత్యత్ర తచ్చ బ్దస్య బలమర్థః ।

**తాత్పర్యం - హోరాలగ్నాధిపతి బలవంతుడైనచో, ఆ గ్రహమునుండి 3-6-8-12 అధిపతులలో బలవత్‌రాశి దశలో మరణం కలుగును. భాగాధి కునికి 6-8-12 లలో బలవద్రాశి దశలో ముందు చెప్పిన విధముగా అంతర్దశలో మరణము కలుగును. ఇది నిశ్చయముగా జరుగును. తత్ అని చెప్పుటవలన, దీనికి బలము అర్థము చెప్పవలెను.**

## గ్రహముల బల నిర్ణయం

సంస్కృతమూలం - బలనిర్ణయ ప్రకారస్తు "అథ ప్రాణః" కారక యోగః ప్రథమోభానామ్ । కారకశబ్దేన అత్రగ్రహా వివక్షితః। తద్యోగమేవ గ్రహాణాం, రాశీనాం చ ప్రాణమితి । ద్వయోః గ్రహయోః బలవిచారే, ఉభయోః గ్రహ యోగే సతి కస్య బలవత్త్వ మిత్యత ఆహా "సామ్యేభూయస్త్వమ్" సామ్యే=గ్రహ

యోగ సామ్యే భూయస్త్వం=బహుగ్రహయోగత్వం బలం; ఉభయత్ర బహు గ్రహయోగసామ్యే కథమిత్యత ఆహ। తతస్తుంగాది ఉచ్చాదిగ్రహయోగః। అత్రాదిశబ్దేన మూలత్రికోణ స్వక్షేత్ర మిత్ర క్షేత్రాదికం గ్రాహ్యమ్ । అత్రాపి సమానత్వే కథమిత్యత ఆహ - నిసర్గస్తతః తతః= ఉచ్చాది గ్రహయోగ సమానత్వే నిసర్గతః=నైసర్గి బలాత్ గ్రహాణాం బలవత్త్వం గ్రాహ్యమ్ ।

**తాత్పర్యం - గ్రహముల రాశుల బలమును ఇట్లు నిర్ణయించ వల యును. గ్రహశూన్య రాశికంటే గ్రహముకల రాశిబలమైనది. కారక గ్రహ ములతో కూడినరాశి బలమైనది. రెండు రాశులలో గ్రహములున్నచో, ఎక్కువ గ్రహములు గలరాశి బలమైనది. రెండు రాశులలోనూ సమానముగా అధిక గ్రహములున్నచో ఉచ్చ-మూలత్రికోణ-స్వక్షేత్ర-మిత్రక్షేత్రములను పరిశీలించవలయును. ఆ తరువాత కూడా బలము సమానముగా ఉన్నచో నైసర్గిక బలమురీత్యా గ్రహబలమును నిర్ణయించవలయును.**

సంస్కృతమూలం -నైసర్గిక బలంతు

శ్లో॥ మందావనీసూను శశాంక పుత్ర వాగీశ శుక్రేందు దివాకరాణాం।
ఏకోత్తరం రూపమగ్రైర్విభక్తం । నైసర్గికం వీర్యముదాహరంతి ॥

ఇతి పూర్వోక్త శాస్త్రోక్తమేవేతి । గ్రహస్థిత్యా భావరాశ్యోః కథమిత్యత ఆహ-తదభావే స్వామిన ఇత్థం భావః తదభావే = గ్రహయోగాభావే స్వామి సంబంధిబలమేవ బల మితిభావః స్వామి గురుజ్ఞా దృగ్యోగో ద్వితీయః స్పష్టమ్ । స్వామినస్తృతీయః స్వామినః=ఉచ్చ మూల త్రికోణాది వృత్తి వశాత్ యద్బలం సంభవతి తద్రాశేస్తృతీయం బలం ఇత్యర్థః అథచతుర్థ బలమాహ - ఆశ్రయతోత్ర విశేషాచ్చతుర్థమ్ అత్రబలప్రకారణే విశేషతః- చరాత్ స్థిరం, బలవత్ । స్థిరాత్ ఉభయం బలవత్ । ఇతి ఆశ్రయతో రాశితః బలంగ్రాహ్యా మిత్యర్థః । ఏతత్ చతుర్థం బలమ్ ।

## గ్రహముల నైసర్గిక బలము

**తాత్పర్యం - గ్రహములకు సహజబలము ఇట్లుండును. ఒకరికంటే ఒకరు బలవంతులుగా (ఉత్తరోత్తరం) గ్రహించవలయును; శని-కుజ-బుధ- గురు-శుక్ర-చంద్ర-రవి గ్రహములు వరుసగా అధిక బలవంతులు. అన్ని గ్రహములకంటే రవి బలవంతుడు; బలహీనుడు శని.**

## గ్రహములు లేనిరాశి బలము

గ్రహములున్నచోట బలము చెప్పబడినది. గ్రహములు లేని రాశికి బలము ఎట్లు నిర్ణయించవలయును. ఇందుకు 4 బలములున్నవి.

1. గ్రహములులేని రాశికి, ఆ రాశ్యాధిపతిని పరిశీలించవలెను.

2. రాశ్యాధిపతి దృష్టి గురు-బుధుల దృష్టి (ద్వితీయబలం)

3. రాశ్యాధిపతి యొక్క ఉచ్చ-మూలత్రికోణ-స్వక్షేత్ర స్థితి పరిశీలించుట (మూడవబలం)

4. రాశియొక్క స్వభావ బలం - చరరాశి కంటే స్థిరరాశి బలమైనది; స్థిరరాశికంటే ద్విస్వభావ రాశి బలమైనది. ద్విస్వభావరాశికి అధిక బలము కలుగుటకు కారణము-ద్విస్వభావరాశి అయిన కన్య, స్వక్షేత్రం,మూలత్రికోణం-ఉచ్చ (బుధునికి) మూడూ ఏర్పడుటయే. ఈ విధముగాఏ చర స్థిరరాశులకూ కలుగదు.

సంస్కృతమూలం - అభియుక్త కారకాః (వృద్ధకారికాః)

శ్లో॥ అధకారకయోరేక నిర్ణయో వచ్మి కారణం
గ్రహయోగవిహీనౌ చేత్ స్వోచ్చస్వక్షేత్రగోబలీ ।
తుంగాది స్థితతుల్యత్వే నిసర్గ బలవాన్ తతః
ఉక్తరాశి విహీనౌ చేత్ అపినైసర్గికం బలమ్ ।
గ్రహయోగేతు తద్యుక్తో బలవాన్మారకః స్మృతః
గ్రహయోగ సమానత్వే గ్రహబాహుళ్యవాన్ బలీ ।
ఏవంకారకమాలోచ్య జాతస్య మృతి మాదిశేత్
ద్విత్ర్యాది గ్రహసంయోగః కారకస్య యధా భవేత్ ।
తత్తత్సంఖ్యాహతాత్తస్మాత్ కారకస్థితి నిర్ణయః
అత్ర ద్విగ్రహసంయోగే చంద్రపాతో ప్రయోజకః॥

శ్లో॥ త్ర్యాది ఖేచర సంయోగే సోఽపిరాహుః ప్రయోజకః
చరరాశి గతాత్ ఖేటాత్ స్థిరరాశిగతో బలీ
స్థిరరాశిగతాత్ ఖేటాట్ ఉభయక్షేత్రగోబలీ ॥

ఇత్యేవం బలాధికం మారకం నిశ్చిత్య, తద్రాశిపర్యంతం దశాంనయేత్ నను ద్వాదశ రాశీనాం మధ్యే కస్యరాశిరారంభశ్చేత్, అత్రకేచిత్ । లగ్నాత్ నవమ మారభ్య దశానయనమాహుః। అన్యేతు – సప్తమ మారభ్య దశా నయన మిత్యాచక్షతే । అపరేతు–లగ్న–సప్తమాధిపత్యోః భాగాధికవాన్, తదధిష్ఠిత రాశిమారభ్య దశానేయేతి వదంతి। సిద్ధాంతస్తు మందోజ్యాయాన్ గృహేషు ఇతి సూత్రవశాత్, విశేష విద్యభావస్థలే లగ్నమారభ్యైవ దశా కల్పనమ్–

**తాత్పర్యం – రాశి గ్రహబలములకు వివరణ చెప్పి అందుకు వృద్ధ కారికులు – పైన చెప్పబడినవి.**

## హెూరాదశ ప్రారంభ రాశి ఏది ?

12 రాశులలో, ఏ రాశినుండి హెూరాదశ ప్రారంభించాలి ? కొందరు 9వ రాశినుంచి అని, మరికొందరు 7వ రాశినుంచి అని, ఇంకొందరు, లగ్న సప్తమాధిపతులలో భాగాధిక గ్రహమున్న రాశినుంచి అని చెప్పారు. కానీ–

సిద్ధాంతం – ఏమిటంటే – మందోజ్యాయాన్ గృహేషు మంద=లగ్నం, అని కటపయరీత్యా అర్థం. సూత్రరీత్యా ఏ దశకైనా విశేష విధులు లేనపుడు, అన్ని రాశులలో లగ్నంబలంమైనది కనుక హెూరాదశకు లగ్నం నుంచే రాశిదశ ప్రారంభించాలి. అందుకు కొన్ని కారికలను ప్రమాణముగా చెప్పబడి నవి.


శ్లో॥ నవమం భావమారభ్య కేచిదాయుర్దశాం విదుః
లగ్నసప్తమ మారభ్య దశామంనిన్యరేపరే ।
తయోరధిపయోర్యస్తు వర్తతేఽధిక భాగతః
తమారభ్య దశానేయేత్యూచిరే తత్త్వ దర్శినః।
సర్వథాలగ్నమారభ్య దశాచింత్యేతి నిర్ణయః ॥

## అంతర్దశా విధానము

సంస్కృతమూలం : అంతర్దశానయన ప్రకారస్తు సర్వత్ర రాశి దశా యాం. తత్త ద్రాశివత్సరాన్ ద్వాదశధావిభజ్య తద్రాశిమారభ్య ప్రకృతి చక్ర వశేన అంతర్దశానేయేతి అత్రేదముదాహరణమ్ ।

సశేషం....

**300 ₹**


श्री सोमनाथ विरचिता
"ज्योतिष कल्पलता" जैमिनि सूत्रभाष्यम्
1-2-3 Chapters and 1st Quarter of 4th Chapter
Somantha's Sanskrit Commentary on "Jaimini Sutras"
[English Translation with Sanskrit Text]
By
Sampath kumar Medavarapu

# 54-आरूढ यौगार्थ दशा

## Arudha Yogartha Dasa

Sampath kumar .M

This is 54th Dasa of 70 Dasa systems. **Arudha Yogartha Dasa** is a unique one which is based on "Arudha".

श्लो॥ आरूढाद्योगार्थां दशां नयन्ति क्रमेण दैवज्ञः
तस्मिन् ह्योजे तस्माद्युग्मे तत्सम्मुखं ग्राह्यम्॥ 11-17
चरभे स्थिरोभययोः क्रमेण कथयेत् फलानिशुभयोगात्
वेश्मनि –सुते शुभश्चेत् राजा स्यात् राजयोग संजातः॥ 18

Meaning-This Dasa starts from Arudha, If Arudha Asc is even sign Dasa starts from Arudha Asc, If Arudha Asc is odd sign then Dasa starts from Smmukha sign of Arudha Asc.

If benefic planets are posited in Movable-fixed-and common signs regularly results will be predicted in order to its position.If 4th and 5th houses are occupied by benefic planets or exalted planets the native will become a minister or its equal rank.

गुरु-चन्द्र-शुक्र दृष्टौ पुत्रोत्पत्तिं तु योगिनो ब्रूयुः
क्रूरा हि दृष्टि योगे निर्धनं ब्रूयात् कदाऽपि मृषा न स्यात्॥ 19
एवं दशायां शुभतारतम्यात् संवादतः संसदि बुद्धि शाली
आलोच्य सर्वं प्रवदेत्कदाऽपि मृषाभवेन्न कदाचिदेषः॥20

Meaning- If Jup-Moon-Venus aspects the native will get a son. If a malefic planet or Rahu posited then the native will become poor. It will not go wrong. Like this verify the position of planets, and then predict the future.

य़ोगार्थायां भुक्तिक्रमतो राशिक्रमेण वा ज्ञेया
अन्ये नवांश रीत्या केचित् द्रेकाणतोऽपि जगुः॥21
अंशविभागस्त्वोजे क्रमेण युग्मे तु विपरीतम्
राश्यंशकानि क्रमतः वदन्ति मुनयोऽखिल शास्त्रज्ञाः॥22

Meaning-The Sub-periods in this "Arudha-Yogardha Dasa" will follow the Sign manner.Some says D-9 manner, and some says Drekkana manner.Amsa also should be in odd and even style.

द्रेकाणं द्वादशधा विभज्य राशिक्रमेण पदयोगात्

आनीय खेचरे तु प्रकृताद्दक्षान् नयन्ति तत्त्वज्!जाः॥23

राशौ बलेन युक्तः राहुर्यदि संस्थितो तदा तस्याम्

अन्ते गृहादि नाशं राजभयं देहविप्लवं कुरुते॥24

Meaning-Drekkana should be divided in to 12 parts, and counting in odd and even manner.If a planet is strong and joined with Rahu, that Sign sub-period will give sale of house-fear from officials-ill health etc… bad results.

तत्रैव भौम युक्ते गृहदाहं व्रणभयं सदा भीतिदम्

मध्ये भंङ्गं शनिना विधुनाक्षीणेन नृपकलहम्॥25

गुरु-बुध्-पूर्णसुधाकर-राश्यद्शिपैः योगदेन संयुक्तः

राशिः कुरुते भूपं नयगुणपूर्वं दशां च पुण्यबलाम्॥26

Meaning-If Mars is joined there , then burning of house , scabies , and unknown fear etc.....by Sat occasional hazards, by waning Moon quarrels with gov’t.

जीवो यत्र दृगाणे सौम्ये कुर्यात् शुभानि तत्खण्डे

क्रूरेऽपि तद्वदेवं द्वययोगे सर्वमेव विचिंत्यं स्यात्॥27


उक्तोन्यायोग्राह्यः दशा विपाकेषु सर्वत्र

अशुभमवश्यं वाच्यं दशावसानेषु वाच्यम्॥28

Meaning-If Jup is posited in benefic Drekkana ,That period or that section of Signs will yield good results. By malefic planets will give bad results.

Above rules will be applicable to all Dasa periods, and at the end of the any Sign Dasa some difficulties will occur, it will be reduced by benefic aspects.

**Example-Y.S. Jagan**



Arudha Asc is Capricorn it is even sign . So Dasa starts from Asc itself.Dasa years will be as like as from Sign to it's Sign lord posited house.

1- Capricorn Dasa= 3
2-Sagittarius Dasa=12
3-Scorpio Dasa =02
4-Libra Dasa =02
5-Virgo Dasa =11
6-Leo Dasa =05
7-Cancer dasa =02
8-Gemini Dasa =06
9-Taurus Dasa =10

-------------------------------------

Total.................. =53

Present Dasa is Taurus Sign dasa from 2015 To 2025

So this Sign lord is not having any malefic effects, So he will enjoy all types of favours from Venus and Merc .5th aspected by Ven and Merc .

So he will become C.M in Taurus Sign Dasa

Ω